# మహా మహిమాన్వితములైన శ్రీ అరునాచలేశ్వరుని శ్రీ పాదుకలకు ప్రత్యేక గురు పూజ

శ్లో| ఏకతః సర్వ దానాని వ్రతాని వివిధానిచ

తీర్థాని, నియమా, యజ్ఞ శివ పాదుకారాధన ఏకతః|

తా| సర్వ దానాలు, సర్వ వ్రతాలు, సర్వ తీర్థ యాత్రలు, యజ్ఞములు, నియమ నిష్టలన్నీ ఒక ఎత్తు. శ్రీ శివ పాదుకారాధన ఒక ఎత్తు అని వేద వాక్యం. దేనిని ఆరాధించుట వలన శ్రీ అరుణాచలుని చెంతకు చేరుతాడు.

ఆ శివుని చేర్చు సాధనమే శ్రీ శివ పాదుకా పూజ

1. నాద బిందాత్మక శివ శక్తియే - "శివ పాదుకలు"
2. శ్రీ అర్ధ నారీశ్వర తత్వమే - "శివ పాదుకలు"
3. వాగార్థ స్వరూపమే – "శ్రీ శివ శక్తి తత్త్వం"

ఇలా వేదాలలో, వేదాంతాలలో ,శాస్త్రాలలో ఎంతగానో వివరింపబడిన ఈశ్వర తత్త్వమే- "శ్రీ అరుణాచలము". ఆ మహా శివ తత్త్వాన్నే శ్రీ శివ పాదుకల రూపముగా మనం దర్శిస్తున్నాము.

శివ శక్తి సమన్వితమైన పరం జ్యోతి స్వరూపమే శ్రీ శివ పాదుకలు.

ఈ మహా మహిమాన్విత మైన శివ పాదుకలు ఆరాధించుట అనగా, అపుడు ఏమి జరుగుతుంది.

1. మంత్రం : అనగా మనో భావన చేత ఈశ్వరుడు ఆహ్వానింపబడుతారు.
2. అపుడు ప్రత్యక్షముగా శ్రీ స్వామివారి శ్రీచరణాలు ఆ పాదుకల యందు సన్నిహితమై ఉంటాయి. అనంతరం, ఆ శ్రీపాదుకల సర్వాణువులలో వ్యాపకులైన శ్రీ పరమేశ్వరులు మనం చేసే ఆ అర్చన స్వయంగా స్వీకరిస్తారు. గురు పౌర్ణమి నాడు, శ్రీ శివ పాదుకార్చన కు మించిన సాధన లేదు. భక్తుల కోట్లాది జన్మల మహా పాతకాలను, భస్మమొనంచి, ఇహ పర భోగాల నిచ్చి, కైవల్యం ప్రసాదించే శక్తి శ్రీ శివ పాదుకలకున్నది.

శ్రీ అరుణాచల శివ తత్త్వానికి అర్థాలు పరమ అద్భుతము. “శివ” అంటేనే మంగళం, క్షేమం, శుభం,శ్రేయస్కరం. ఇవి కొన్ని అర్థాలు మాత్రమే.

ఈ తత్త్వం, జాగ్రత్, స్వప్న, సుషుమ్న అవస్థలలో అనుభూతి కలుగదు. ఈ పై 3 త్రిగుణాలకు, అతీతమైన స్థితి మరొకటి

ఉన్నది. అది సమాధి స్థితి; తురీయ స్థితి. ఆ తురీయ భూమికయే “శివ”.

శివం : అంటే “పరమ” శాంతం

శివం : అంటే నిశ్చల ప్రసన్న శాంత స్థితి

సమస్త బ్రహ్మాండాల కోట్లను ప్రకాశింప చేసే, మూలమైన వెలుగే “శివం”.

ఎవరు అన్నింటి యందూ ఉన్నారో, ఎవరి యందు అన్నీ ఉన్నవో, అతడే “శివం”. “శివ” అనే రెండు అక్షరములలో, మహాదైశ్వర్యం, అమ్రుతత్త్వపు సిద్ధి దాగి యున్నవి.

‘అరుణాచలా’ అని ఒక మారు పిలచినా చాలు, శుభం, శాంతి, శుద్ధత, “మోక్షమే” చివరకు ప్రసాదించగల స్వభావము శ్రీ అరుణాచలునిది. శ్రీ స్వామి తనతో అంబను కూడి “సాంబు” నిగా, (స+అంబ): సాంబ. సర్వ జగత్ బ్రహ్మాండములను నిర్వహిస్తుంటారు.

జీవులలో అనేక తరగతులు ఉన్నారు. శ్రవణ,మనన, ధ్యాన సాదనలతో, జ్ఞానం పొంది, అత్మానుభూతిని కలిగిన వారు ఈ జీవులలో ఉత్తమ తరగతికి చెందిన పరమ పవిత్రులు. వీరు ధన్యులు.

| | | | |
|---|---|---|---|
| 1 | పిత్రు దేవతల లోకంలో | ఆత్మ జ్ఞాన సాధన చేసి ఆత్మ జ్ఞానం కలిగితే ఆ జ్ఞానం వారికి | ఒక స్వప్నం వలె ఉంటుంది |
| 2 | గంధర్వ లోకంలో | ఆత్మ జ్ఞాన సాధన చేసి ఆత్మ జ్ఞానం కలిగితే ఆ జ్ఞానం వారికి | నీటిలో ప్రతిబింబంవలె ఉంటుంది |
| 3 | బ్రహ్మ దేవుని లోకంలో | ఆత్మ జ్ఞాన సాధన చేసి ఆత్మ జ్ఞానం కలిగితే ఆ జ్ఞానం వారికి | వెలుగు నీడకు గల భేదం వలె ఉండును |
| 4 | మానవ లోకంలో | ఆత్మ జ్ఞాన సాధన చేసి ఆత్మ జ్ఞానం కలిగితే ఆ జ్ఞానం వారికి | అద్దంలో మన ప్రతిబింబం స్పష్టముగా చూచినంతగా |

ఆత్మ జ్ఞానము పొందుట ఈ మానవ లోకంలో సులభమైనట్లు, మరి ఏ లోకం లోనూ, సులభం కానే కాదు. బ్రహ్మ లోకం వెళ్ళుట అంత సులభం కాదు కదా. ఎంతో ఎంతో దీర్ఘ కాలం తపస్సులు చేసిన వారు మాత్రమే బ్రహ్మ లోకం చేరుకోగలరు. చివరకు అక్కడికి వెళ్ళినా, అక్కడయినా సరే 'ఆత్మ విచారం' చేయాలి. నేను ఎవరు? నేను ఎక్కడి నుండి వచ్చాను? నాకు అందరితో ఉన్న బాంధవ్యం ఏమిటి? అసలు వ్యక్తిగతంగా నా కర్తవ్య

మేమిటి? ఈ సాధన ఏ లోకానికి ఆత్మ వెళ్ళినా, “పరిపూర్ణత్వం” పొందే వరకు సాగించాల్సిందే.

ఒక కుండలో నీరు ఉంటుంది, అందులో ఆకాశం ప్రతిఫలిస్తుంది. ఆ కుండ పగిలి పోతే, అందులో ప్రతిఫలించిన ఆకాశం, “సర్వ వ్యాపకమైన” ఆకాశంలో కలసిపోతుంది. అట్లే, కొందరు పరమాత్మలో చేరుటకు, ఏవో ఏవో దివ్య లోకాలకు వెళ్ళనవసరం లేదు. వారు ఏ దివ్య లోకం నుండి ఇక్కడికి వచ్చినా, ఎక్కడ ఉన్నా పరబ్రహ్మమందే, సహజ స్థితి యందు, తమ పరబ్రహ్మ స్థితి యందే నిరంతరమూ ఆనందిస్తూ ఉంటారు.

మన అమ్మ దోగాడే బాల్యంలో, ఒక పెద్ద గదిలో,అనేక బొమ్మలు, ఆట వస్తువులు, తిను బండారాలు, ఇంకా ఎన్నో వస్తువులు, గ్రంధాలు, దేవుని అనేక సూక్తులు ఇవన్నీ ఉంచి, ఆ పాపను ఆ ప్రదేశములో వదలి, ఏది తీసుకుంటుందో నని అందరూ వేచి చూస్తుంటే, కొంత సేపు ఆ ఆట బొమ్మలన్నీ పరికించి చూచి, ఏదీ స్పర్శించనే లేదు. ప్రక్క గదిలో ఎవరో సాధువు వచ్చి, తన ముందు చిన్న బాణ లింగ ముంచు కొని, ధ్యానం చేస్తూ కన్నులు మూసుకొని ఉన్నారు. ఈ చిన్న పాప

దోగాడుతూ వెళ్లి, ఆ సాధువు ముందున్న "బాణ లింగం" తీసుకున్నది. అలా ఆమెకు శివభక్తి పుట్టుకతో ఊపిరి అయినది.

1. శివ భక్తి 2. శివార్చన 3. శివ వ్రతం 4. శివ జ్ఞానం 5. శివ ధ్యానం. ఈ 5 రకముల యోగముల కలయికే ఒక యోగం. ఈ కలయిక ఒక గొప్ప సామ్రాజ్యం సృష్టిస్తుంది. అందులో ఎవరు కూర్చుంటారో. వారు ఈ భూలోకంలో, ఏ మహారాజుకీ లేని, సంపదలు ఉన్నట్లుగా వేదం భావిస్తుంది. వారు మహా యోగ సామ్రాజ్యంలో చక్రవర్తులుగా వర్ణిస్తుంది వేదం.

శ్రీ కరుణామయి జన్మించిన గృహం విష్ణు భక్తి మయం. 100 తరాలు శ్రీ రామ కోటి ప్రతి తరంలో వ్రాశారు. వారంతా శ్రీ కృష్ణ భక్తులు, శ్రీ రామ చంద్రుని భక్తులు. శ్రీ వేంకటేశ్వర, శ్రీ లక్ష్మీ నృసింహ భక్తులు. ఆ గృహంలో సుందర కాండం, శ్రీ మద్రామాయణ పారాయణం, ముకుంద మాలా స్తవాలు వినిపిస్తుంటాయి. ఆ ఇంట్లో చిలకలు రామ నామం చేస్తుంటాయి. మరి కరునమయికి, ఎలా శివ భక్తీ వచ్చిందో?? అలా వచ్చేందుకు ఆ పరిసరాలలో ఎక్కడా ఆస్కారమే లేదు.

శ్రీ కరుణామయి, ఎవరూ నేర్పించకనే, పుట్టుక తోనే,'శివ ధ్యానం' లో పరవశించి కూర్చొని ఉండేది. ఆమెది

మధురాతి మధురమైన 'మాదుర్య భక్తి'. తను సృష్టించుకున్న తన అంతరంగ ఆనంద కాననంలో, తానే మహారాజ్ఞి.

శ్రీ కరుణామయి, తన 16 సం|| తిరువణ్ణామల్లై, తల్లిదండ్రులతో కలసి మొదటిసారి వెళ్లారు. అక్కడ అరుణాచల పర్వత అరణ్యములో ప్రవేశించి, అద్భుత అనుభూతి పొందారు. ఇపుడు తిరిగి ఇంటికి వచ్చినారు, రాత్రిబవళ్ళు, ఒకటే ధ్యాస. 'అరుణాచల వెలుగు తప్ప, ఈ ప్రపంచం ఉన్నదో లేదో కూడా, గుర్తించలేని స్థితి లో ఉండిపోయింది. ఆ తరువాత కొంత కాలానికే, శ్రీ కరుణామయి శ్రీ పెనుశిల అరణ్యాలకు వెళ్లి, గరుడాచల పర్వతాల పైన, నిరంతరం, ధ్యాన స్థితిలో, రోజులు, నెలలు, అలాగే, ఉండిపోయేవారు. 10 దీర్ఘ సం|| మౌనంలో, ధ్యానంలో, 10 ని||వలె గడచి పోయాయి. 'అరుణాచల శివ' అనే 'అనంత' (Infinite) సముద్రం నుండి, అమృత పానం చేశారు శ్రీ కరుణామయి. తమ జన్మ జన్మల శివ తపస్సును పూర్తి చేసుకుని, అవాజ్య  కారుణ్యంతో, శ్రీ కరుణామయి, గరుడాచల పర్వత శిఖరాలు దిగి  క్రిందికి వచ్చారు.

'నేను-నాది అనే తీవ్ర మాయలో కొట్టుమిట్టాడుతూ, సత్యా, అసత్యములేవో ఆ చిక్కుముడిని విడదీయలేక సతమత

మవుతున్న మానవాళి వద్దకు, మన వద్దకు,అపరిమిత కారుణ్యంతో, కరుణామయి క్రిందికి, అనగా మనందరిపై ప్రేమతో మన స్థాయికి వచ్చారు.

నేను, నాది అనే 'అహం '(I ness) పోగొట్టి, స్వస్వరూప జ్ఞానం, మనందరికీ ప్రసాదించటంలో, సృష్టాది నుంచి మనకున్న మాయ బంధాలు చేధించటంలో, పునర్జన్మ రహితమైన 'ముక్తి'ని ప్రసాదించటంలో, మనకు అమ్మ కరుణామయి కంటే వేరు ఎవరున్నారు? అమోఘమైన తమ జ్ఞాన స్పర్శతో, మానవ జాతిని నిద్రావస్థ నుండి మేల్కొలిపి, ఆనందావస్థకు చేర్చుటకు శ్రీ కరుణామయి కంటే మనకు మరెవరున్నారు.

పరమ పావనమైన విజయదశమీ పుణ్య దినాన మనందరి కోసమే ఈ లోకానికి, విచ్చేసిన శ్రీ కరుణామయి అమ్మ మాటిమాటికి ఆవిర్భవించరు. ఇంత మధురమైన అమ్మ కాలంలో, అమ్మతో కలసి, ఈ లోకంలో ఉన్న మనం ఎంతో ధన్యులము.

**శ్లో| త్రికోణ రూపిణీ శక్తికి, బిందు రూపః శివః స్మృతః**

**అవినాభావ సంబంధః తస్మాత్ బిందు త్రికోణయో**

తా| శ్రీ చక్రం లోని, పైన కేంద్ర బిందువే శివ రూపం ఈ శివుని చేత ఆవరింపబడిన త్రికోణం శక్తి ఈ రెంటికీ, ఎలాగా అవినాభావ సంబంధం (Inseparable కనెక్షన్)ఎట్లు ఉండునో, అదియే, శ్రీ శివ శక్తి పాదుకలు.ఇందు, ఒక పాదుక శ్రీ స్వామి వారిది. రెండవ పాదుక శ్రీ అమ్మ వారిది.

<u>శ్రీ రుద్ర వేద మంత్రంలో:</u>

శ్లో| యోఽగ్నే యో అప్సుయ ఔషదీషు
యో రుద్రో విశ్వా భువనాని వేశ
తస్మై రుద్రాయ అస్తు”

ఇది వేద మంత్రంలో ఉన్న సత్యం. అనగా, అగ్నిలో,జలంలో,ఓషధులలో, ఒకటేమిటి, ఈ సమస్తము నందూ ప్రవేశించి ఉన్న మహా తేజః స్వరూపులు, శివ శక్తులు శ్రీ స్వామివారు శ్రీ గురు దక్షిణా మూర్తి, అమ్మ వారు శ్రీ దక్షిణా మూర్తి రూపిణి.

ఈ విశ్వమంతా 11 విధాలుగ, పంచ భూతమ్మలై, 11*5=55 రూపాలలో, శివ శక్తులు అంతా వ్యాపించి యున్నారు.

1. అంతరిక్షంలో – కోట్ల (Planets) బ్రహ్మాండాలలో

2. సమస్త దేవతలందరిలో
3. సమస్త ఋషులు
4. సమస్త భౌతిక ప్రపంచంలో, మానవులు, సకల ప్రాణి కోట్లు.
5. సమస్త యజ్ఞములందు:

| | |
|---|---|
| వాక్ యజ్ఞం | సేవా యజ్ఞం |
| మనో యజ్ఞం | దాన యజ్ఞం |
| కర్మ యజ్ఞం | స్వాధ్యయన యజ్ఞం |
| తపో యజ్ఞం | వేదపటన యజ్ఞం |
| జ్ఞాన యజ్ఞం | వైదిక అగ్ని యజ్ఞాలు యజ్ఞం |

ఇలాగ సర్వము నందు శివ శక్తులు వ్యాపించి ఉన్నారు అని గ్రహించుటయే గొప్ప యోగం. అట్టి శ్రీ అరుణాచలేశ్వర శివ శక్తి శ్రీ పాదుకలకు, శ్రీ కరుణామయి మహా దేవి చేత పూజ దర్శించటానికి, మన కళ్ళు ఎన్నో పుణ్యాలు చేసుకున్నవి మన జీవితంలో ఆ క్షణాలు చాలా మహోన్నతమైనవి

దానికి ముందు రోజు, శ్రీ పెనుశిల క్షేత్రంలో, శ్రీ సాలగ్రామ దక్షిణా మూర్తి స్వామికి, గురుపూజ ప్రత్యేకంగా జరుగుతుంది. చాలా చాలా శక్తి వంతమైనది శ్రీ పెనుశిలలో ఉన్న శ్రీ దక్షిణా మూర్తి స్వామి వారి సన్నిధి. ఎంత అజ్ఞాని యైనా,

ఇక్కడ స్వామిని పూజిస్తే, వారికున్న సమస్త అజ్ఞాన దోషాలు, జడత్వం, మంద భాగ్యం, మతి మరుపు దోషాలు తగ్గి, శుభాలు కలుగుతాయి.

శ్రీ దక్షిణా మూర్తి స్వామి పూజ వలన, నవ గ్రహాలలో అన్ని గ్రహాలు సరిగా లేకుండా, బాగా నెగటివ్ గా ఉన్నా సరే, శ్రీ గురు దక్షిణా మూర్తి బలం కలిగితే, గురు బలం వస్తుంది. గురు బలం ఉంటే, తక్కిన గ్రహాల పవర్ లేకున్నా సరే, ఈ పవర్ వలన, మానవ జీవితంలో ఎదురయ్యే నిందారోపణలు, ఘర్షణలు, కుటుంబ కలహాలు, సూర్య దోషాలు, ఇతర గ్రహ దోషాలు, ఏమీ పని చెయ్యవు.

అందులోనూ, సాలగ్రామం తో చెయ్యబడిన శ్రీ దక్షిణా మూర్తి స్వామి వారు కనుక, ఇక్కడ శక్తి అనంతం. ఒక మానవుడు చాలా శ్రమతో పూర్తి చేసే పనులు గురు బలంతో అవలీలగా చేస్తారు. పనులలో విజయం చేకూరుతుంది. చాలా దోషాలు తొలగి పోతాయి. అన్నీ అనుకూలంగా మారి, గౌరవం పెరుగుతుంది.

ఈ సంవత్సరం 'మరింత ప్రత్యేకత ఏమిటంటే, శ్రీ అరుణాచల శివ స్వామి వారి- అతి రుద్రం అతి పెద్ద పాదుకులకు, అమ్మ శ్రీ కరుణామయి, స్వయంగా శివ నాగ మల్లికా, పుష్పాలతో ప్రత్యేక పూజ, భక్త జనులందరి శుభం కోసం 'గురు పూజ' చేస్తున్నారు.

ఆ పూజ దర్శించుటకు కోటి జన్మల సౌభాగ్యం కావాలి.  ఆ పూజ ప్రత్యక్షంగా మీరు దర్శించునప్పుడు, 'ఓం శివాయ గురవే నమః' . అణ్ టే    శివం. అని జపిస్తూ ఉండండి.

శ్రీ మణి ద్వీపంలో ప్రతి నిత్యం, విశ్వ శాంతి కోసం ప్రతి నిత్యం 'గో పూజ', శ్రీ లలితాంబిక శ్రీ చక్ర పూజ, శ్రీ పంచ ముఖేశ్వర శివ లింగానికి రుద్రాభిషేకం, శ్రీ మహా గణేశ ప్రత్యేక పూజ, శ్రీ సుబ్రమన్యేశ్వర స్పెషల్ పూజలు, శ్రీ ఆంజనేయ స్వామి వారికి ప్రత్యేక పూజలు, శ్రీ మహా లక్ష్మీ దేవి కి, శ్రీ మహా సరస్వతీ దేవి కి ప్రత్యేక పూజలు, శ్రీ పెనుశిల లక్ష్మీ నృసింహా స్వామి సాలగ్రామాలకు, స్పెషల్ పూజలు, నివేదనలు జరుగుచుండును.

శ్రీ మణి ద్వీప మహా సంస్థానం విశ్వ శాంతికి కృషి చేస్తూ, అనేక ఆరాధనలు, నిత్యగ్నిహోత్రాలు, అన్నదానాలు, బ్రాహ్మణ భోజనాలు, వేదమాతకు సేవ ఇలాగ ఎన్నో కార్యక్రమాలు చేపట్టినది. కరోనా సమయంలో, హైదరాబాద్ వద్ద నడచి వెళ్ళే వలస కార్మికులకు వేలాది మందికి అన్నదానం, బెంగుళూరు నుండి నడచి వెళ్ళే వలస కార్మికులకు, అన్న దాన కార్యక్రమాలు, భారీ ఎత్తున చేసి, సేవా కార్యక్రమాలు సైతం నిర్వహిస్తూ, కష్టాలలో ఉన్నవారి కోసం, పూజాది కార్యక్రమాలు నిర్వహించి, శ్రీ మణి ద్వీప మహా సంస్థానం, నిష్కామంగా ఎన్నో సేవలు అందిస్తూ, మీ అందరి సహకారంతో ముందుకు సాగిపోతూ, మీ అందరికీ, అనేక శుభ మంగళాలు, మంచి ఆరోగ్యం, సుఖ, శాంతులు కలగాలని కోరుకుంటూ

ఈ 2020 సం|| ప్రత్యేకంగా, గురు పౌర్ణమి సందర్భంగా, అమ్మ, శ్రీ పాదపూజ, B.L.R. (ఇండియా) భారత దేశములో జరుగుతున్నది. అంతేగాక, శ్రీ శివ పాదుకలకు – మహా పూజ. **శ్రీ అరుణాచల శివ పాదుకలకు – శ్రీ కరుణామయి మహా దేవి పూజ.** ఆ పూజ దర్శించుటకు కోటి జన్మల సౌభాగ్యం. ఆ పాద పూజ అందరూ దర్శించేందుకు ఏర్పాట్లు కావింపబడినవి

సదా, మీ అందరి సేవలో
శ్రీ మణి ద్వీప మహా సంస్థానం
శ్రీ పెనుశిల, భారత దేశం.